క్లుప్తంగా

'పద్మశాలి యుద్ధభేరి'ని విజయవంతం చేయాలి



డిచ్‌పల్లి: కోరుట్లలో ఈనెల 13న నిర్వహించ నున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మండ్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన సంఘం సభ్యులతో కలిసి చలో కోరుట్ల పద్మశాలీ యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంపీపీ గద్దె భూమన్న, నగర అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య, రూరల్ కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలువేరి దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జేసీఐ నిజామాబాద్ స్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు నేషనల్ లెవెల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రిన్సిపాల్ రజీయొద్దిన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా చేనేత దినోత్సవం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత కార్మికుడు సత్యనారాయణను సత్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు శ్రీపతి శేఖర్, రూరల్ మాజీ అధ్యక్షుడు లోలం జగదీష్, యువజన మండల అధ్యక్షుడు అంకం నరేష్, కన్నెపల్లి ప్రసాద్, చిట్ల శ్యామ్, సత్యనారాయణ, శ్రీనివాస్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరంలో..

నిజామాబాద్‌నాగారం: కోటగల్లిలోని నగర పద్మశాలి సంఘం భవనంలో సోమవారం చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను సంఘ అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య సన్మానించారు. నగర కమిటీ సభ్యులు యాదగిరి, హన్మాండ్లు, రామకృష్ణ, గుండయ్య, మోహన్, గంగచరణ్, శంకర్, సురేష్, సూర్య ప్రకాష్, నాగభూషణం పాల్గొన్నారు.

యోగాసనాల్లో విద్యార్థుల ప్రతిభ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన యోగాసనాల ఛాంపియన్‌షిప్ పోటీల్లో మోపాల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా వారిని సోమవారం పాఠశాలలో సన్మానించి అభినందించారు. హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు నరేష్, భగవంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞాన్'పై విచారణ చేపట్టాలి

సుభాష్‌నగర్: నగరంలోని విజ్ఞాన్ హైస్కూల్ బెస్ట్ అవైలబిలిటీ స్కీం కింద 170 మంది దళిత విద్యార్థులను అడ్మిషన్ చేసుకుని, వారి వద్ద నుంచి అదనంగా డబ్బులు డిమాండ్ చేసిందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఈమేరకు హైదరాబాద్‌లోని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ కుమార్‌ను కలిసి ఫిర్యాదుచేశారు. శివప్రసాద్ మాట్లాడుతూ.. ఈవిషయమై గతంలో కలెక్టర్, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. వెంటనే ఈ విద్యా సంస్థపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సందీప్‌కుమార్, సంజీవ్,సాయినాథ్ పవార్ పాల్గొన్నారు.

తిరుపతికి తరలిన బీసీ నేతలు

నిజామాబాద్‌నాగారం: తిరుపతిలో జరిగిన అఖిల భారత బీసీ 8వ జాతీయ మహాసభకు నిజామాబాద్ బీసీ సంఘం నాయకులు తరలి వెళ్లారు. వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, సుమారు 50మంది సభ్యులు ఉన్నారు.

8 సెల్‌ఫోన్లు రికవరీ

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వారం రోజుల కిందట చోరీకి గురైన రోగుల బంధువుల 8సెల్‌ఫోన్లు రికవరీ అయినట్లు ఒకటో టౌన్ సీఐ విజయ్ బాబు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో వాటిని ప్రదర్శించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఖలీల్‌వాడిలోని హరిచరణ్‌మార్వాడి కాంప్లెక్స్‌లో కర్ణం నిశాంత్ సెల్‌ఫోన్లు విక్రయిస్తుండగా పట్టుకొని విచారించామన్నారు. అతన్ని అరెస్టు చేసి సెల్‌ఫోన్లు రికవరీ చేశామన్నారు.

ఖిల్లా రామాలయం అభివృద్ధికి కృషి

- హైవేపై స్వాగత తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



డిచ్‌పల్లి సమీపంలోని జాతీయరహదారిపై స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కవిత, తదితరులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లాలో చారిత్రక ప్రసిద్ధి పొందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. రామాలయాన్ని సోమవారం రాత్రి ఆమె, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌లతో కలిసి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిఠించారు. జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలను పూర్తి చేసుకుని, హైదరాబాద్ వెళుతూ, మార్గమధ్యలో డిచ్‌పల్లిలో ఆమె పర్యటించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయరహదారిపై స్వాగత తోరణంతోపాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. ప్రణాళికలను తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇస్లాంపుర వద్ద రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖిల్లా రామాలయం అభివృద్ధికి రూ.3కోట్లు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత సమీపంలోని కేపీ దాబాలో తేనేటి విందు స్వీకరించారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, సర్పంచ్ రాధకృష్ణారెడ్డి, ఎంపీపీలు రమేష్ నాయక్, నల్ల సారిక, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఈసీ తీర్మానాలు అమలు చేయాలి..

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయం పాలక మండలి (ఈసీ)లో తీసుకున్న తీర్మానాలను అమలు చేసేలా చూడాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈమేరకు వారు ఎమ్మెల్సీ కవితను కలిసి వినతి పత్రం అందజేశారు. నాయకులు దేవిక, అక్షయ్, రవీందర్, శివసాయి, ఆకాష్ పాల్గొన్నారు.

గిరిజన బంధును అమలు చేయాలి..

నిజామాబాద్‌నాగారం: సీఎం కేసీఆర్ ప్రకటించిన గిరిజన బంధును తక్షణం అమలు చేయాలని తెలంగాణ ఎరుకుల హక్కుల ఐక్య పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేశారు. ఎరుకుల గిరిజనులకు రూ.2 లక్షల రుణాలు అందజేసి 90శాతం సబ్సిడీ ప్రకటించాలని కోరారు. అలాగే ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆమెను కలిసి జీతాలు పెంచాలని, ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మెల్సీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

జీవన భృతి అమలుచేయాలి..

ఖలీల్‌వాడి: బీడీ పరిశ్రమలో పని చేస్తున్న వాళ్లందరికీ జీవన భృతి అమలు చేయాలని, కటాఫ్ తేదీని, కొత్త దరఖాస్తులపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కోరుతూ, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, నరేందర్, రాజేశ్వర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేస్తున్న ఎరుకుల సంఘం నాయకులు.. ఐఎఫ్‌టీయూ నాయకులు.. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న కవిత, నేతలు

తల్లిపాల ప్రాముఖ్యత గొప్పది



జీజీహెచ్‌లో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

డిచ్‌పల్లి (నిజామాబాద్‌రూరల్) : తల్లిపాలు ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలు గుర్తించాయని జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, ప్రపంచం మొత్తం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించిందన్నారు. మహిళా కమిషన్ చైర్మన్ ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్, గర్భస్థ క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. మొదటి రెండు కాన్పుల వరకు రెండు విడతలుగా రూ. 5 వేలు నగదు వారి బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతాలో జమచేస్తారన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, జిల్లా మహిళా అధికారి రసూల్‌బీ మాట్లాడుతూ తల్లిపాలు అమృతం వంటివన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీడీపీవో స్వర్ణలత, డిచ్‌పల్లి ఎంపీడీవో గోపిబాబు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దీపక్ రాథోడ్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు పి రాజేందర్, ఐకేపీ ఏపీఎంలు సువర్ణ, నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరిత, బుజ్జి, సమీనా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఆరోగ్యకార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం

నిజామాబాద్‌అర్బన్: పిల్లలకు తల్లిపాలే ఎంతో శ్రేయస్కరం అని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కవితరెడ్డి అన్నారు. నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మామూలు పాలు తాగిన పిల్లల కంటే, తల్లిపాలు తాగిన పిల్లలు చాలా తెలివి కలిగి ఉంటారన్నారు. అన్ని రకాల పోషకాలు తల్లిపాలలో సమృద్ధిగా ఉంటాయన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్, ఐఎంఏ మహిళ విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండారి సుజాత, ప్రియాంక, వైద్యులు ఫరీదబేగం, సాయిలక్ష్మి, జలగం తిరుపతిరావు, బాలేష్, పూర్ణిమా, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

పంచాయతీ కార్మికుల రాస్తారోకో



డిచ్‌పల్లిలో రాస్తారోకో చేస్తున్న జీపీ కార్మికులు



సిరికొండలో..

డిచ్‌పల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 33వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జీపీ కార్మికులు డిచ్‌పల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ఇరువైపులా అరగంట పాటు వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మురళి, గంగాధర్ మాట్లాడుతూ.. జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేసి, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు రాజేందర్, బాబు, రమేష్, నాగరాజు, శ్యాంసన్, భారతి, రాజేశ్వర్, భూమయ్య, రవి, రాము, సంతోష్, దుర్గ, బాబా, సాయిలు, గంగాధర్, మహేష్, బాలు పాల్గొన్నారు.

సిరికొండ: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో సోమవారం రాస్తారోకో చేశారు. తమను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. నాయకులు రమేష్, సాయారెడ్డి, రాజన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి



సిరికొండలో మౌనం పాటిస్తున్న విద్యార్థులు



జక్రాన్‌పల్లిలో..



నగరంలో..

సిరికొండ/జక్రాన్‌పల్లి/ఖలీల్‌వాడి: : ప్రజా గాయకుడు గద్దర్‌కు కార్మిక సంఘాల సభ్యులు, వామపక్ష పార్టీల నేతలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో ఆయా వర్గాల నాయకులు సోమవారం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. గద్దర్ అక్షరాలను పదునైన తూటాలుగా మలిచి పాట అనే అయుధాన్ని తన గొంతులో బిగించుకుని శ్రమ దోపిడి లేని సమరాజ్యం కోసం అడుగులు వేశాడన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

బాక్సింగ్ క్రీడాకారులకు న్యాయం చేయాలి



ప్రభుత్వ జీవోలను చూపుతున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: దేశానికి అంతర్జాతీయ పతకాలు తీసుకవచ్చిన బాక్సింగ్ క్రీడాకారులు నిఖత్ జరీన్, హుస్సాముద్దిన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని రాష్ట్ర అథ్లెటిక్స్ గోల్డ్‌మెడలిస్టు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్‌ఖైసర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్‌భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో నిఖత్ బంగారు, కామన్‌వెల్త్ చాంపియన్‌షిప్‌లో హుస్సాముద్దిన్ కాంస్యపతకం సాధించడంతో రాష్ట్ర ప్రభుత్వం 8నెలల క్రితం గ్రూప్–1 క్యాడర్‌లో ఉద్యోగాలు కల్పిస్తూ జీవో జారీ చేశారన్నారు. కానీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు కేశవేణు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై ఉన్న పార్లమెంట్ అనర్హత వేటును ఉపసంహరించుకోవాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు, స్పీకర్ రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ భవన్ వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హాందన్, ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, నాయకులు రత్నాకర్, జావిద్ అక్రమ్, రోహిత్, రాజ నరేందర్‌గౌడ్, సంతోష్, రామకృష్ణ, మహేష్, గంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండ



నిజామాబాద్ సిటీ: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో కాంగ్రెస్ అండగా ఉంటుందని నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి భూపతి రెడ్డి పేర్కొన్నారు. గూపన్‌పల్లి మహాలక్ష్మి మాతా మందిరంలో సోమవారం ఆయన ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, తాహెర్ బిన్ హందాన్, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, ధర్మగౌడ్, పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

సుభాష్‌నగర్: బీడీ కార్మికులకు షరతులు లేకుండా జీవనభృతి చెల్లించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం (బీఎల్‌టీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు, నాయకులు ఆంజనేయులు, సబ్బని లత, జగదీష్, సుజాత, లక్ష్మీ, స్వరూప, మధు, సాయిబాబా, సుదర్శన్, రమేష్ గౌడ్ ల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



యువకులకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న నగేష్‌రెడ్డి

ధర్పల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని చల్లగర్గే గ్రామానికి చెందిన 30 మంది యువకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసి సరైన న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం ఇందల్వాయి మండలంలోని రాంసాగర్ తండాలో ఆయన పర్యటించారు. ఆయన సమక్షంలో తండాలోని పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు ఆర్మూర్ బాలరాజ్, నర్సయ్య, రాకేష్, రాజు, ఆనంద్, మహిపాల్‌రెడ్డి, నవీన్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఎల్ఐసీ గంగాధర్, గంగారెడ్డి, ఒడ్డెరాజు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



ధర్పల్లి: ధర్పల్లి తహసీల్దార్‌గా మాలతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన గంగసాగర్ బదిలీపై కామారెడ్డి జిల్లాకు వెళ్లారు. మెదక్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మాలతి బదిలీపై ధర్పల్లికి వచ్చారు. కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఆమెకు అభినందనలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,332	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	100	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	50	70	దోసకాయ	20	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	80	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	80			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు)- 1.40 ,4.40, 7.30, 10.30
స్క్రీన్-2	మెగ్-2(ఇంగ్లీష్)- 11.00 4.40 బేబి-2023(తెలుగు)-1.30,10.30 సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్ (తెలుగు)-7.20
స్క్రీన్-3	సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్ (తెలుగు)- 10.25,1.30,4.30,10.30 బేబి-2023(తెలుగు)- 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు) -11.00, 1.55, 4.50, 7.45,10.40
స్క్రీన్-2	మెగ్-2(తెలుగు)3డీ-10.45,1.25 7.20,10.00 ఎల్.జి.ఎమ్(తెలుగు)-4.05
స్క్రీన్-3	రాఖీ ఔర్ రానీకి ప్రేమ్ కహానీ(హిందీ)- 10.05,7.00,10.35 కృష్ణగాడు అంటే ఒక రేంజ్(తెలుగు)-1.40 మిస్టేక్(తెలుగు)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10, 6.30 ఓపెన్‌హైమర్(ఇంగ్లీష్)-2.40 ఎల్.జి.ఎమ్(తెలుగు)-10.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	మెగ్-2(తెలుగు) - 10.00, 2.00 సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్-6.00,9.00
లలితామహల్	ఎల్.జి.ఎమ్
విజయ్	బేబి

సంక్షిప్తం

ఇంటింటికీ మొక్కలు పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మాదరి లత దేవరాజ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ సుప్రియ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ పోతే రాజు, ఎఫ్ఏ శంకర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ఎదుట తపస్ ధర్నా

బోధన్: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ప్రతినిధి కర్నె శంకర్ వెల్లడించారు. సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సంఘం ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ ప్రతినిధులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి నూతన తహసీల్దార్ ఖలీమ్‌ను మండల ప్రజాప్రతినిధులు సోమవారం సన్మానించారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ పోతేరాజు, తొర్లికొండ సర్పంచ్ సురేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, రాజారెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

సుభాష్‌నగర్: వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఎంపీహెచ్ఏల నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు విక్టోరియా, జ్యోతి, శశికళ, రూప, సునీత, సమంత, స్రవంతి, సవిత పాల్గొన్నారు.

11నుంచి లలితా మహాయాగ మహోత్సవం

నిజామాబాద్ సిటీ: నగరంలోని లలితా దేవి ఆశ్రమాలయంలో ఈ నెల 11నుంచి 13 వరకు గణపతి సహస్ర మోదక హవన, శత రుద్రహోమ, లక్ష కుంకుమార్చన సహిత లలితా మహాయాగ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ధర్మాధికారి వేలేటి రాజేంధర్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లిలో నిరుపేద వృద్ధదంపతులకు సోమవారం అన్నయ్య ప్రజాసేవ సైన్యం నిర్వాహకుడు విఠల్ ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించారు. ఆయన మాట్లాడుతూ.. ఎవరైన నిరుపేదలు ఉంటే తమను సంప్రదించాలన్నారు.